క్లుప్తంగా

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రజలు ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు వాడొద్దని డీఎల్‌పీఓ వేదావతి అన్నారు. గురువారం పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న రెండు దుకాణ యజమానులకు రూ. 50 వేల జరిమానా విధించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా వేస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత జగదేవ్‌పూర్‌గా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌లో భాగంగా 2009లో చేర్యాల నియోజకవర్గం కనుమరుగై జనగామలో కలవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. డివిజన్ ఏర్పాటు కోసం గత మూడేళ్లుగా ఉద్యమం చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నిన్న మెదక్ సభలో రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన సీఎం కేసీఆర్ అన్ని అర్హతలు ఉన్న చేర్యాలను ఎందుకు ప్రకటించ లేదని ప్రశ్నించారు.

సన్మానం



ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపోలు(దుబ్బాక): దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ఓ ఫంక్షన్‌హాల్‌లో సత్కరించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరం కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాలు, దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం, తదితర హామీలపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మదు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, రాకేశ్, రాషీద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తాం'

జగదేవ్‌పూర్(గజ్వేల్): ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ పూర్తి వ్యతిరేకమని, ఓట్లతో తగిన బుద్ధి చెప్తామని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రాగులరాజు హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో ముదిరాజ్‌లకు స్థానం కల్పించకపోవడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో తమ సత్తా ఎంటో చూపిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో యూత్ మండలాధ్యక్షుడు సురేష్, మహిళ విభాగం అధ్యక్షురాలు జయమ్మ, సర్పంచ్ భిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

గజ్వేల్‌రూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి పేర్కొన్నారు. పట్టణంలోని సాయి జీడీఆర్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

'మిగులు భూమిపై విచారణ జరిపించండి'

హుస్నాబాద్: పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం వెనుక ప్రాంతంలో ఉన్న మిగులు భూమిపై విచారణ జరిపించాలని అఖిలపక్ష నాయకులు గురువారం వేర్వేరుగా ఆర్డీఓ బెన్ షాలెమ్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. సర్వే నంబర్ 12లో మొత్తం ఆరు ఎకరాల భూమి ఉండగా, ఇందులో పట్టాదారులకు మినహా 2 ఎకరాల మిగులు భూమి ఉందన్నారు. మిగులు భూమికి సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా, కొంత మంది ప్రజాప్రతినిధులు భూమిని కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ జిల్లా బాధ్యులు డేగల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపూర్.. స్వచ్ఛత భేష్

ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం కితాబు

సిద్దిపేటరూరల్: ఇబ్రహీంపూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, స్వచ్ఛతా కార్యక్రమాలు భేష్ అని ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం కితాబునిచ్చింది. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామాన్ని బృందం సభ్యులు సందర్శించారు. వారు గ్రామంలోని ఇంకుడుగుంతలు, శ్మశానవాటిక, సామూహిక గొర్రెల షెడ్లు, డంప్‌యార్డులు, రిచార్జ్‌పిట్‌లు, సోలార్‌విద్యుత్, డబుల్‌బెడ్రూంలు, ప్రకృతి వనాలను సందర్శించారు. అంతటా స్వచ్ఛత పాటించడం బాగుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ భిక్షపతి, ఎంపీడీఓ మురళీధర్‌శర్మ, సర్పంచ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని, కోమటిబండగుట్టపై నిర్మించిన మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ ప్రాంతాలను ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం గురువారం పరిశీలించింది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న నాగాలాండ్ రాష్ట్రానికి చెందిన ట్రెయినీ ఐఏఎస్ బృందం సభ్యులు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ ఆదేశాల మేరకు పరిశీలించారు. కోమటిబండగుట్టపై నిర్మించిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను పథకం ఈఈ రాజయ్య బృందం సభ్యులకు వివరించారు. ప్రభుత్వాస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ సాయికిరణ్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో డీఈఈ నాగార్జున, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ సందర్శన

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా వారికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర రైతాంగానికి కలిగిన ప్రయోజనాలను ఎస్ఈ వేణు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష ఎకరాల పంట సాగుకు చర్యలు తీసుకుంటోందన్నారు. రిజర్వాయర్లు నిర్మించి ప్రభుత్వం సాగు, తాగు నీరు అందిస్తోందని అధికారులకు వివరించారు.



మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ పైలాన్ వద్ద ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం

కొమురవెల్లికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



చేర్యాల: బైక్ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నిర్వహించిన పూజలకు బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 200 ద్విచక్రవాహనాలపై ర్యాలీగా తరలివెళ్లారు. వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఉల్లెంగుల ఏకానందం, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

మద్దూరు(హుస్నాబాద్): జనగామ ఎమ్మెల్యే టికెట్ అధిష్టానం ఎవరికి కేటాయించినా పని చేస్తామని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి టికెట్ రావాలని కోరుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి ముడుపు కట్టేందుకు మద్దూరు మండల కేంద్రం నుంచి కొమురవెల్లి వరకు బైక్ ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో మద్దూరు వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత, మేక సంతోష్ మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు అయోమయానికి గురికావొద్దన్నారు. ఎంపీపీ కృష్ణారెడ్డి తన వెంట 20 మంది సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు ఉన్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, కోఆప్షన్ సభ్యులు జిలానీ, సర్పంచ్‌లు సుందరగిరి, స్రవంతి పర్శరాములు, కృష్ణవేణి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ పట్టణంలో..



తొగుట ఉన్నత పాఠశాలలో..

చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం

చంద్రయాన్-3 విజయవంతం కావడంపై జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో గురువారం సంబరాలు నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

అక్రమ అరెస్టులు సరికాదు



బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): ఆందోళన చేసే వారిని అరెస్ట్ చేయడం సరికాదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తారనే సమాచారంతో గురువారం బీజేపీ నాయకులను బెజ్జంకి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గుర్తు చేసేవారిని అరెస్ట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు దాచారం ఎంపీటీసీ కొలిపాక రాజు, బుర్ర మల్లేశంగౌడ్, సంగ రవి, గంగుల ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: మంత్రి క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులను పోలీసులు మందుస్తుగా అరెస్టు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బుగ్గరాజు, శ్రీను, సురేశ్, రాజు, రాజిరెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకే సెలూన్ల అనుమతి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలో కేవలం నాయీ బ్రాహ్మణులకు తప్ప ఇతరులు సెలూన్ షాపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నాయీబ్రాహ్మణ సేవాసంఘం, న్యూ నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు రాజనర్సును కలిసి వినతిపత్రం అందించారు. మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి ఇతరులు సెలూన్ షాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వజీర్, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాద నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి

చేర్యాల(సిద్దిపేట): జిల్లావ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం జిల్లా వైద్యాధికారి కాశీనాథ్‌కు సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్‌రెడ్డి వినతిపత్రం అందించారు.

ప్రభుత్వ స్థలం కేటాయించాలని వినతి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలానికి ఇటీవల మంజూరైన గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల నిర్మాణానికి 15 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాలోత్ భీలునాయక్ తహసీల్దార్ సంజీవ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

బీమా చెక్కు అందజేత

హుస్నాబాద్: గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో ఖాతాదారుడైన అనుమసుల రవీందర్‌రెడ్డి ప్రమాదవశాత్తు మృతిచెందగా, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖా తాపై ప్రమాద బీమా సౌకర్యం ద్వారా నా మిని భార్య లతకు గురువారం రూ. 1 లక్ష చెక్కును సీఐ కిరణ్, బ్రాంచి మేనేజర్ రామకృష్ణ అందజేశారు.

'మైనార్టీలపై చిన్నచూపు'

గజ్వేల్‌రూరల్: మైనార్టీలపై బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో మైనార్టీ నాయకులు మీర్జా జమీల్‌బేగ్, మున్నాతో కలిసి ఆయన మాట్లాడారు. మైనార్టీలు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్మికులకు అండగా ఉండాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా కార్మికులకు మోటార్ సైకిళ్లను వెంటనే అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలని బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం అడిషనల్ లేబర్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అన్ని రకాల అవకాశాలను కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు, కార్మిక కుటుంబాలకు కార్డులు, నష్టపరిహారాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. చేతి వేలిముద్రలకు బదులు ఐరిస్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య, మండల భాస్కర్, నాయకులు సత్యం, బాబు, నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.



అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

చిన్నకోడూరు(సిద్దిపేట): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ జగదీశ్వర్ సూచించారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్‌లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దన్నారు. వాహనదారుల్లో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రభుత్వం

మిరుదొడ్డి(దుబ్బాక): బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అర్హులైన వారికి అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు అధికారికంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మిరుదొడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ గోవర్ధన్‌కు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని చెప్యాలలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంలు గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేయకపోవడంతో గూడు లేని నిరుపేదలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అబద్దాల హామీలతో గద్దెనెక్కిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాక ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అగురం కనకారెడ్డి, చెన్నై భూపాల్ గౌడ్, నేరండ్ల వెంకట్‌గౌడ్, రాజు, శంకరయ్య, యాదగిరి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోండి



ఆందోళన చేస్తున్న కార్మికులు, సిబ్బంది

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 31వ తేదీ వరకు శాంతియుత నిరసనలు చేపడుతామని.. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది దిలీప్, శేఖర్, ప్రవీణ్, కార్మికులు రాజయ్య, రామస్వామి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి



మల్లన్న సన్నిధిలో కర్ణాటక ఎమ్మెల్యే సిద్దు సవాది

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే సిద్దు సవాది అన్నారు. గురువారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందకు ముందు నర్సింగరావు గెస్ట్‌హౌస్‌లో మాట్లాడారు. బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అధిష్టానం తనను పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేష్‌గౌడ్, జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బీరప్ప, బల్ల శ్రీను, దండ్యాల లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, సనాది కరుణాకర్, మధు, శ్రీను, పరుశ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి

రాయపోలు(దుబ్బాక): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని షోలాపూర్ సౌత్ ఎమ్మెల్యే సుభాష్ చంద్ర దేశ్‌ముఖ్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఆ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.

ఓటమి భయంతోనే కామారెడ్డికి..

వర్గల్(గజ్వేల్): గజ్వేల్‌లో ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ కామారెడ్డికి పారిపోయారని మహారాష్ట్రలోని వార్ధా ఎమ్మెల్యే పంకజ్ రాజేష్ గోయల్ అన్నారు. గురువారం ప్రవాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నందన్‌గౌడ్ పర్యవేక్షణలో, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరాంశ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రెండో ఏఎన్ఎంలను ఎలాంటి పరీక్షలు, ఇతర షరతులు లేకుండా నేరుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో ఏఎన్ఎం ఉద్యోగ నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక ఏళ్లుగా ఏఎన్ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న తమను కాదని, నూతనంగా ఉద్యోగ నోటిఫికేషన్ వేయడం ఎంటని ప్రశ్నించారు. రెగ్యులర్ చేయని పక్షంలో జిల్లా కేంద్రంలోని మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, సహాయ కార్యదర్శి సంపత్, ఏఎన్ఎం జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ దరఖాస్తుల ఆహ్వానం

రాయపోలు(దుబ్బాక): మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని దౌల్తాబాద్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో గురుకుల డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభమవుతున్నాయని చెప్పారు. వివరాలకు 9848089333, 9705954624 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

◆ మైనంపల్లి క్షమాపణ చెప్పాలి

గజ్వేల్: మంత్రి హరీశ్‌రావుకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నూనె కుమార్ గురువారం డిమాండ్ చేశారు.

◆ ఆటో డ్రైవర్లకు అవగాహన

మర్కూక్(గజ్వేల్): ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నింబంధనలు పాటించాలని ఎస్ఐ శంకర్ అన్నారు. గురువారం మర్కూక్‌లో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు లైసెన్స్‌లు లేకుండా ఆటో నడపవద్దని, లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

◆ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కౌన్సిలర్ బత్తుల స్వామి అన్నారు. గురువారం ఖాళీ ప్రదేశాలు, మురికి కాలువల్లో దోమల నివారణకు యాంటీ లార్వా మందు పిచికారీ చేయించామన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

◆ వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల, నంగునూరులోని వేంకటేశ్వరాలయంలో వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్లు కస్తూరి కాశినాథం, మంగు రాధాకృష్ణరావు తెలిపారు. పూజలో పాల్గొనే భక్తులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

◆ 'దాడులను సంఘటితంగా ఎదుర్కోవాలి'

గజ్వేల్: దళితులపై దాడులను సంఘటితంగా ఎదుర్కోవాల్సిన అవసరముందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన దండోరా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో నేటికీ దళితులపై వివక్ష కొనసాగుతుందన్నారు. సమావేశంలో నాయకులు గుండ్ర నర్సయ్య, దుర్గయ్య, చెక్‌పోస్టు నర్సయ్య, ఈది యాదగిరి, గుండ్ర నర్సింలు పాల్గొన్నారు.

◆ ఆర్థిక సాయం

దుబ్బాక: పట్టణానికి చెందిన నీలకంఠ సంఘం సభ్యురాలు తుమ్మ అనసూయ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా చీర్లంచ రాములు నరసవ్వ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 5 వేలు, అక్క నారాయణ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 4 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం బాధిత కుటుంబానికి అందించారు.

◆ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ

వర్గల్(గజ్వేల్): ఎస్ఎఫ్ఐ వర్గల్ మండల కమిటీ ఎన్నిక గురువారం నిర్వహించినట్లు గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నాచారం శేఖర్ పేర్కొన్నారు. అధ్యక్షుడిగా శివ, కార్యదర్శిగా సంపత్, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, ఆనంద్, శైలజ, సహాయ కార్యదర్శులుగా వంశీ, రేఖ, సభ్యులుగా భిక్షపతి, అంజలి, చందన, దీపిక, అఖిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

◆ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

చిన్నకోడూరు(సిద్దిపేట): సిద్దిపేట లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సర్పంచ్ హరిపురి సంతోషి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామంచలో గ్రామ పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో 165 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాస్‌లే, ఫ్రూట్ జ్యూస్ అందజేశారు. స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపం

సిద్దిపేటకమాన్: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ సీఎస్‌బీ కార్యాయలంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ముజఫరొద్దీన్ గుండెనొప్పితో మృతిచెందగా.. మృతుడి కుటుంబ సభ్యులతో సీపీ శ్వేత గురువారం ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. డిపార్ట్‌మెంట్ తరపున రావాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. సిద్దిపేట పోలీసు సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది ముజఫర్ స్వస్థం నల్లగొండ వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున రూ. 20 వేలు కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.

◆ సకాలంలో సరుకులు అందజేయాలి

తొగుట(దుబ్బాక): తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను మండల రేషన్ డీలర్లు గురువారం సన్మానించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు సకాలంలో సరుకులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జహీర్, డీలర్లు వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, షాదుల్, నారాయణరెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

◆ స్ప్రింక్లర్ల పంపిణీ

నంగునూరు(సిద్దిపేట): స్ప్రింక్లర్లతో నీరు ఆదా అవ్వడమే కాకుండా ఖర్చులు కుడా ఆదా అవుతాయని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పాలమాకులలో 252 మంది రైతులకు స్ప్రింక్లర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నయంగా ఆయిల్‌పామ్, కూరగాయ పంటలను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో రాగుల సారయ్య, ఏఎంసీ చైర్మన్ సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, సర్పంచ్ కుమారస్వామి, కృష్ణారెడ్డి, అయిలయ్య, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

◆'ఆ పాఠశాలపై చర్యలు తీసుకోండి'

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న గోల్కొండ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీఎస్‌యూ జిల్లా కన్వీనర్ జోగారి రాజు డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ జోగు ప్రభుదాసుకు వినతిపత్రం అందించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించామన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రవి, నగేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.